క్లుప్తంగా

కూరెళ్లకు సన్మానం



కూరెళ్లను సన్మానిస్తున్న బీఎస్పీ నాయకురాలు ప్రియదర్శిని

రామన్నపేట : పద్మశ్రీ పురస్కారానికి ఎంపికైన డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యను బుధవారం బీఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేడి ప్రియదర్శిని కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేడి సంతోష్, జోగుల శేఖర్, ఎడ్ల విజయ్ నాయకులు గూని రాజు, నకిరేకంటి నర్సింహ, బందెల అనిత, కొంగరి రాజలింగం, మేడి నవీన్ పాల్గొన్నారు.

మంత్రి కొండా సురేఖను కలిసిన యాదాద్రి ఉద్యోగులు



మంత్రికి స్వామి వారి ఫొటో బహూకరిస్తున్న ఉద్యోగులు

యాదగిరిగుట్ట : దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖను యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ ఉద్యోగులు బుధవారం హైదరాబాద్‌లో కలిశారు. మంత్రికి ఆలయ ఉద్యోగుల సంఘం జేఏసీ చైర్మన్ జి.రమేష్‌బాబు శ్రీస్వామి వారి లడ్డూ ప్రసాదం, శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఫొటోను అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల బృందం జె.కృష్ణ, దయానంద్, మంద స్వామి, ఎం.కృష్ణస్వామి, ఆచార్యులు బి.సురేంద్రచార్యులు, కిరణ్‌కుమారాచార్యులు, అరుణ్ కుమారాచార్యులు, పవన్‌కుమారాశర్మ పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎంకు ఆహ్వానం

భువనగిరి రూరల్ : మండలంలోని వడాయిగూడెం శివాలయంలో నిర్వహించనున్న శివరాత్రి ఉత్సవాలకు రావాలని కోరుతూ ఆలయ కమిటీ చైర్మన్ దాసాల నర్సింహ బుధవారం ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు

'ఉపాధి' పనుల పరిశీలన

భువనగిరి రూరల్ : మండలంలోని హన్మాపురం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను బుధవారం ఎంపీడీఓ గుత్త నరేందర్‌రెడ్డి పరిశీలించారు. ఉపాధి పనులలో కూలీలు చేస్తున్న పనులను, వారి హాజరు పట్టికను పరిశీలించారు. అదేవిధంగా మండలంలోని మన్నెవారిపంపు, వడపర్తి, అనంతారం గ్రామాల్లో పల్లెప్రకృతి వనాలను పరిశీలించి పలు సూచనలు చేశారు.

నోట్ బుక్స్ పంపిణీ

భువనగిరి : పట్టణంలోని బ్రాహ్మణవాడ పరిధిలో గల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం శ్రీకర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో టిఫిన్ బాక్స్‌లు, నోట్ బుక్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు భాస్కర్‌రావు, రామకృష్ణరావు,కౌన్సిలర్ పంగరెక్క స్వామి, నాయకులు రాజు, సుమన్, సాజిద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందులాల్, ఉపాధ్యాయులు విజయశ్రీ ఉన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి మందులు అందజేశారు. అదే విధంగా స్కూల్‌బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు నాగమణి, వైద్యుడు జయంత్‌కుమార్, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని చందన స్కూల్‌లో కల్టివేటింగ్ ఆర్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బుధవారం ప్రముఖ చిత్రకారుడు కూరెళ్ల శ్రీనివాస్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రామేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'త్వరలో బీఆర్ఎస్ ఖాళీ'

భువనగిరి : త్వరలో బీఆర్ఎస్ ఖాళీ అవుతుందని శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్ అన్నారు. ఉద్యమకారులకు మద్దతుగా స్థానిక అమరవీరుల స్థూపం వద్ద బుధవారం ఒక రోజు దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమ ద్రోహులకు ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే, మంత్రి పదవులను కట్టబెట్టిన చరిత్ర కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఊదరి బాలమల్లేష్, గుండెబోయిన పవన్‌కళ్యాణ్, నరేష్, పృథ్వీరాజ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

అడ్డగూడూరు : మండలంలోని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నానని ఎంపీపీ దర్శనాల అంజయ్య అన్నారు. మండల కేంద్రంలో నిర్మించిన సీసీ రోడ్డును బుధవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలెంల త్రివేణి, ఎంపీటీసీ పెండెల భారతమ్మ, ఉపసర్పంచ్ రణధీర్ రెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ పాలకవర్గ సభ్యులకు సన్మానం



చౌటుప్పల్ : జైకేసారంలో పాలకవర్గ సభ్యులను సన్మానించిన గ్రామస్తులు



రామన్నపేట : వెల్లంకి సర్పంచ్‌ని సన్మానిస్తున్న కూరెళ్ల విఠలాచార్య

భువనగిరి రూరల్ : మండలంలోని వడపర్తి, తాజ్‌పూర్ గ్రామాల పంచాయతీ పాలక వర్గ సభ్యులను బుధవారం ఆయా గ్రామాల నాయకులు సన్మానించారు. వడపర్తి గ్రామ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి పంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాలు అందజేశారు. తాజ్‌పూర్ గ్రామంలో యువజన నాయకుడు ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులను సన్మానించారు. అనంతరం పంచాయతీ సిబ్బందిని సన్మానించారు.

చౌటుప్పల్ : మండల పరిధిలోని జైకేసారం గ్రామ పంచాయతీ పాలకవర్గం వీడ్కోలు సమావేశం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొర్పూరి సైదులుతో పాటు పాలకవర్గ సభ్యులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మందుల శ్రీశైలం ఉపసర్పంచ్ బండమీద యమునయాదగిరి, వార్డు సభ్యులు మాదగోని శేఖర్, పల్లె మధుకృష్ణ, పల్లె శ్రీకాంత్, శారద, భిక్షమాచారి, నక్క లక్ష్మయ్య, జీంద్రు సంతోష్‌రెడ్డి, నిమ్మల నీలిమ, లింగాల స్వామి, గంగదేవి మల్లేష్, కాసులబాద నర్సింహ, నీల శేఖర్, బోదాసు వెంకటేష్ పాల్గొన్నారు.

సర్పంచ్ వీడ్కోలు సమావేశం

వలిగొండ : సర్పంచ్‌ల పదవీ కాలం ముగియనుండడంతో మండలకేంద్రంలోని రైతు వేదికలో బుధవారం సర్పంచ్‌ల ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, జెడ్పీటీసీ వాకిటి పద్మా అనంతరెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల్ నర్సింహ, ఎంపీఈఓ గీతారెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని గౌస్‌కొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం పంచాయతీ పాలకవర్గ సభ్యులను పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావణ్యదేవేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ గుర్రం బాల్‌రెడ్డి, వార్డుసభ్యులు కందాల రేణుక లక్ష్మారెడ్డి, మునుకుంట్ల దేవయ్య, కాసుల విజయలక్ష్మీప్రసాద్, గూడూరు మల్లారెడ్డి, దేవమ్మ సత్యనారాయణ, మర్రి వాణిపాండురెడ్డి, కోఆప్షన్‌సభ్యులు మర్రి బుచ్చిరెడ్డి, లింగాల మధు, ఎంపీటీసీ బొక్క అమృత ధర్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శి సరిత తదితరులు ఉన్నారు.



బీబీనగర్ : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రమేష్



మోటకొండూర్: సన్మాన సభలో మాట్లాడుతున్న సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత



భువనగిరిరూరల్ : వడపర్తి సర్పంచ్ కృష్ణా రెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు

గ్రామాభివృద్ధికి సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు

మోటకొండూర్: గ్రామాభివృద్ధికి సహకరించిన వారికి సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత ధన్యవాదాలు తెలిపారు. బుధవారం మోటకొండూర్ గ్రామపంచాయతి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన గ్రామ పాలక వర్గ వీడ్కోలు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం పలువురు గ్రామస్తులు పంచాయతీ పాలక వర్గ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వీరస్వామి, ఎంపీఓ ఆకుల కిషన్, ఉపసర్పంచ్ బుగ్గ భాగ్యలక్ష్మీ, వార్డు సభ్యులు కాంబోజు నాగరాజు, వంగాల స్వరూప, జంపాల సత్తమ్మ, జహంగీర్, నర్సమ్మ, నాయకులు సీరబోయిన మల్లేష్ యాదవ్, బొలగాని సత్యనారాయణ, ఐలయ్య, బీరయ్య ఉన్నారు.

తుర్కపల్లి: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సర్పంచ్‌ల వీడ్కోలు సమావేశం ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ పాలకవర్గం సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ బీకూనాయక్, ఎంపీడీఓ ఉమాదేవి, తహసీల్దార్ దేశ్యానాయక్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు పలుగుల నవీన్‌కుమార్, గిద్దె కరుణాకర్, మోహన్‌బాబునాయక్, బోరెడ్డి వనజహన్మంత్‌రెడ్డి, సర్పంచ్‌లు రాంమోహన్‌శర్మ, అమలబాలక్రిష్ణ, ఆంజనేయులు, మల్లప్ప, మహేందర్, సత్యనారాయణ, సురేశ్‌నాయక్, శ్రీవాణివెంకటేశం, యాటపోషమణి, సరితరామోజీనా యక్, బిచ్చునాయక్, బాబునాయక్, లలితశ్రీనివా స్, శ్రీవాణిఅమరసింహా రెడ్డి, మల్లేశం పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని వెల్లంకి, సిరిపురం, బోగారం గ్రామాల్లో బుధవారం పంచాయతీ పాలకవర్గాల ఆత్మీయ సన్మాన సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో ప సర్పంచ్‌లు ఎడ్ల మహేందర్‌రెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, అంతటి పద్మారమేష్, ఎంపీటీసీలు ఎర్రోళ్ల లక్ష్మమ్మ, గోగు పద్మాసత్తయ్య, ఉపసర్పంచ్‌లు రవ్వ అనసూయ, దాసిరెడ్డి శ్రవన్‌కుమార్‌రెడ్డి, జెల్ల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు పి.యాదయ్య, జ్యోతి, అయ్యపురెడ్డి, వార్డుసభ్యులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో బుధవారం పద్మశాలీ యువజన సంఘం ఆధ్వర్యంలో 'రామాయణం-నేటి యువతకు ఆదర్శం' అనే అంశంపై వ్యాసరచన, 'స్వాతంత్ర్యం-అమరవీరుల త్యాగాలు' అనే అంశంపై వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన సంఘం అధ్యక్షుడు గంజి యుగేందర్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగియున్న ప్రతిభను వెలికితీసేందుకే ఈ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు రుద్ర చందు, ఆడెపు అరవింద్, ఆటిపాముల ధర్మేందర్, సూరెపల్లి జగదీశ్, మహేశ్, మూశం శ్రీనివాస్, బోగ సాయి, ఉదయ్, ఏలే శివశంకర్, పట్నం కృష్ణకుమార్, వనం వెంకటేశం, సీత సుధాకర్ పాల్గొన్నారు.

కొండపైకి ఆటోలు అనుమతించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న ఐఎన్‌టీయూసీ ఆటో యూనియన్ నాయకులు

యాదగిరిగుట్ట: యాదాద్రి కొండపైకి ఆటోలకు అనుమతించాలని కోరుతూ ఐఎన్‌టీయూసీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యాదాద్రి కొండపైకి ఆటోలను అనుమతించకపోవడంతో ఆటో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఆటో యూనియన్ అధ్యక్షుడు నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి మల్లేష్ గౌడ్, క్యాబ్ డ్రైవర్స్ రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి, ఆటో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ లాల్ రామవత్, జీవన్‌రెడ్డి పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కావాలి

ఆత్మకూరు(ఎం): పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కావాలని మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనువాస్, పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, బొట్టు అబ్బ య్య, కిష్టయ్య, ఇంద్రారెడ్డి, సత్యనారాయణ, నాతి భిక్షపతి, ఎడ్ల అనిత, దేవినేని శైలజ, నరేష్, ఉదయ్‌కుమార్, సోమేష్, లోడి వెంకటయ్య, రాంబాబు, బాలనర్సయ్య పాల్గొన్నారు.

భువనగిరిలో కాషాయ జెండా ఎగరడం ఖాయం : మాజీ ఎంపీ

యాదగిరిగుట్ట: పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరిలో కాషాయ జెండా ఎగరడం ఖాయమని మాజీ ఎంపీ నర్సయ్యగౌడ్ అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో బుధవారం నిర్వహించిన బీజేపీ పట్టణ, మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని విశ్వ కర్మ యోజన పథకంపై అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు మోదీ నామస్మరణ మారుమోగుతుందన్నారు. గల్లీలో ఎవరున్న.. ఢిల్లీలో మోదీ ప్రధానిగా ఉంటాన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిరిగె శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్, మండల, పట్టణ అధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్, భువనగిరి శ్యాంసుందర్ పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం) : సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

బీజేపీతోనే సుస్థిరత సాధ్యం

మోటకొండూర్: బీజేపీతోనే సుస్థిరత సాధ్యమని మాజీ ఎంపీ బూర నర్సరయ్య గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మహాలక్ష్మీ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన వికసిత భారత కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విశ్వకర్మ యోజనపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్, పీసరి తిరుమలరెడ్డి, జోరుక ఎల్లేష్, రవీందర్, గంగారపు నరేష్, శ్రీధర్‌రెడ్డి, బాలరాజు, భూరెడ్డి జనమేజయరెడ్డి, ప్రవీణ్, నవీన్ పాల్గొన్నారు.

పౌర హక్కులపై అవగాహన పెంచుకోవాలి

మోత్కూరు : పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యుడు దాసరి తిరుమలేష్ అన్నారు. బుధవారం మోత్కూరు మండలంలోని రాగిబావి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. చట్టం దృష్టిలో అందరూ సమానులేనని అన్నారు. ఆర్ఐ దాసరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి, ఏఎస్ఐ ప్రభాకర్ నాయుడు, ఎస్సీ సంక్షేమ శాఖ బాలికల వార్డెన్ ప్రసన్న, పంచాయతీ కార్యదర్శి స్వాతి, ఉప సర్పంచ్ యాదిరెడ్డి, అంగన్‌వాడీ టీచర్ స్వప్న, లైన్‌మెన్ సురేష్, కానిస్టేబుల్ హుస్సేన్, గ్రామ పెద్దలు రాంపాక రాములు, కరుణాకర్, ఉపేందర్, స్వామి, రవి, యాదయ్య, ఎల్లయ్య, పాపయ్య, కృష్ణ, చందు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని దాతర్‌పల్లి గ్రామంలో బుధవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ప్రభాకర్ రెడ్డి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసమే చట్టాలు ఉన్నాయన్నారు. మానవ హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ విజయసింహా రెడ్డి, సర్పంచ్ బైరగాని పుల్లయ్య, ఎంపీటీసీ కాల్నె అయిలయ్య పాల్గొన్నారు.

పౌర హక్కులపై అవగాహన ఉండాలి

వలిగొండ : రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని జంగారెడ్డిపల్లెలోని ఎస్సీ కమ్యూనిటీ హాలులో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పౌర హక్కులను కుల, మత,వర్గ, లింగ బేధాలు లేకుండా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివరాత్రి ఎల్లమ్మ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మనోహర్ , వార్డు సభ్యులు పాల్గొన్నారు.



మోత్కూరు : పౌర హక్కులపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

జూలూరులో..

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో బుధవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మూఢ నమ్మకాలు, అంటరానితనం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల తదితర విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని, మైనర్ పిల్లలను పనికి పంపించొద్దని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక పరిపుష్టి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాకరి రేణుక నర్సింగ్‌రావు, ఎంపీటీసీ శంకరమ్మకిష్టయ్య, ఉపసర్పంచ్ వట్టిపల్లి హంసబాలరాజు, ఎస్సీ హాస్టల్ వార్డెన్ రెక్కల శైలజ, ఏఆర్ఐ నర్సింహారెడ్డి, పాంకుంట్ల బస్వయ్య, వార్డుసభ్యులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట రూరల్: మాట్లాడుతున్న ఎంపీడీఓ ప్రభాకర్ రెడ్డి

ఆత్మకూరు(ఎం): మండలంలోని సర్వేపల్లిలో బుధవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుంకిశాల ఎల్లయ్య, ఎంపీడీఓ ఎండీ నిరంజన్, ఆర్ఐ వై. మల్లిఖార్జున రావు, పంచాయతీ కార్యదర్శి సోలిపురం దామోదర్ రెడ్డి, వార్డెన్ రాజాలు బాయి పాల్గొన్నారు.

పౌరహక్కుల దినోత్సవం

మోటకొండూర్: మండలంలోని ఆరెగూడెం గ్రామంలో బుధవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వీరస్వామి, సర్పంచ్ బాలసిద్దులు, ఏఓ సుజాత, దరావత్ నరేష్, సురేష్, ఆనంద్, సంతోష్, సోఫియా పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

బీబీనగర్: బీబీనగర్‌లోని జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పలువురిని ఆకట్టుకున్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా, ప్రేమజ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అలైన్‌మెంట్ మార్చాలని వినతి

చౌటుప్పల్ : రీజనల్ రింగ్‌రోడ్డు అలైన్‌మెంట్ మార్చాలని కోరుతూ మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు బుధవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే పిలాయిపల్లి కాల్వ, హైటెన్షన్ విద్యుత్ టవర్లు, కాళేశ్వరం ప్రాజెక్టు, గ్యాస్ పైప్‌లైన్లు, గౌరెల్లి హైవేలకు తమ భూములు కోల్పోయామని వినతిపత్రం తెలిపారు.

బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడిగా శ్రీకాంత్

గుండాల : మండలంలోని పెద్దపడిశాల గ్రామానికి చెందిన గద్దం శ్రీకాంత్‌ను బహుజన సమాజ్ పార్టీ ఆలేరు నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కనుకుంట్ల పాండు బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మహిళా కన్వీనర్ కొమ్ము సరిత, సంతోష, లింగస్వామి, శ్రీశైలం, ప్రకాష్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్‌గా శ్రావణ్‌కుమార్

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో బుధవారం ఎమ్మార్పీఎస్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్‌గా మండల పరిధిలోని ధర్మోజిగూడెం గ్రామానికి చెందిన బొడ్డు శ్రావణ్‌కుమార్‌ను నియమించారు. కార్యక్రమంలో బోయ లింగస్వామి, రామచంద్రం, వెంకటేష్, శంకర్, లింగస్వామి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

రాజాపేట : మండలంలోని బసంతపురం గ్రామానికి చెందిన వడ్లకొండ రాజుకు చెందిన పూరిగుడిసె ఇటీవల ప్రమాదవశాత్తు దగ్ధమైంది. బుధవారం బీమగాని శివగౌడ్ రూ. 10వేలు, ఎంబీఆర్ ఫౌండేషన్ నుంచి మెండు సంతోష్‌రెడ్డి రూ. 5వేల నగదును బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో మెండు భగవాన్‌రెడ్డి, పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కోమటిరెడ్డిని విమర్శించడం తగదు

బొమ్మలరామారం : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని విమర్శించడం తగదని కాంగ్రెస్ మండల నాయకుడు తునికి మహేష్ అన్నారు. మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో రమేష్, శ్రీనివాస్, శ్రీకాంత్, చంద్రమౌళి, శేఖర్, యాదగిరి, సందీప్ ఉన్నారు.

వాష్‌రూమ్‌ల నిర్మాణానికి శంకుస్థాపన

బీబీనగర్: మండలంలోని కొండమడుగు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో వాష్‌రూమ్‌ల నిర్మాణానికి బుధవారం సర్పంచ్ కడెం లతరాజేష్ శంకుస్థాపన చేశారు. కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ సహకారంతో వాష్‌రూమ్‌లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, పంచాయితీ కార్యదర్శి అలివేలు, మాజీ జెడ్పీటీసీ పెంటయ్య, వార్డు సభ్యులు రమేష్, శ్రీకాంత్, జ్యోతిశ్రీరాంగౌడ్, ఉమాదేవి పాల్గొన్నారు.

15వ ఆర్థిక సంఘం నిధులపై సమావేశం

బీబీనగర్: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. 2024 -25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 15వ ఆర్థిక సంఘం నిధుల యాక్షన్ ప్లాన్‌-పై ప్రణాళిక రూపొందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, ఎంపీడీఓ శ్రీవాణి, సూపరింటెండెంట్ హరిశివకుమార్, ఎంపీటీసీలు బాలచందర్, అండాలు, వీణ పాల్గొన్నారు.

ప్రజా గాయకుడు గద్దర్ ఆశయసాధనకు కృషిచేయాలి

భూదాన్‌పోచంపల్లి : ఉద్యమకారుడిగా, విప్లవ కవిగా తన జీవితాన్ని పీడిత ప్రజల కోసం త్యాగం చేసిన ప్రజా గాయకుడు గద్దర్ అని ఆయన ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మహాజన గళం వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల గణేశ్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో మహాజన గళం ఆధ్వర్యంలో ప్రజా గాయకుడు గద్దర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్, డీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి రాసాల వినోద్‌యాదవ్, కవి గాయకుడు గుండెల లింగస్వామి, ప్రజాసంఘాల నాయకులు కోట రాంచంద్రారెడ్డి, మంచాల మధు, పిట్టల శ్రీనివాస్, నకిరేకంటి సతీష్, జిల్లా వెంకటేష్, కాసర్ల రాజు, నకిరేకంటి రవి, దుబ్బ విష్ణుక్, సుధాకర్, కుక్క సంపత్, సగ్గు మణికంఠ, పరమేశ్, నవీన్, మధు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలోని తొర్రూర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం గద్దర్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్త రాం చెందర్,మామిండ్ల రత్నయ్య, పెరుమాండ్ల యాదగిరి, రవీందర్, సాయిని యాదగిరి, వెంకటేశం, సత్తిరెడ్డి, సత్తయ్య, శ్రీను, అచ్చయ్య, సత్యనారాయణ, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : గద్దర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

బొమ్మలరామారం : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి అన్నారు. మండలంలోని ఖాజీపేట్‌లో మన ఊరు-మన బడి పథకంలో భాగంగా రూ. 11.65 లక్షలతో నిర్మించిన పాఠశాల భవనాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సరిత, ఎంఈఓ కృష్ణ, సర్పంచ్ అరుణా శ్రీను నాయక్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నిర్మూలన ప్రతిఒక్కరి బాధ్యత

మోటకొండూర్: కుష్టు వ్యాధి నిర్మూలన ప్రతిఒక్కరి బాధ్యత అని సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత అన్నారు. బుధవారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మోటకొండూర్ గ్రామపంచాయతీ వద్ద కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ఎవరికైనా కుష్టు వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. వైద్యుల సూచనల మేరకు చికిత్స తీసుకోవాలన్నారు. అనంతరం గ్రామస్తులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది దేవావర, ధనమ్మ, కృష్ణారెడ్డి, యాకయ్య, మమత, జ్యోతి పలువురు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బస్‌షెల్టర్ ప్రారంభం

బీబీనగర్: మండల పరిధిలోని ఇస్రాయిపల్లి కుంటలో వార్డు సభ్యుడు నెల్లుట్ల ప్రశాంతిశ్రీశైలం ఆధ్వర్యంలో నిర్మించిన బస్‌షెల్టర్‌ను బుధవారం జెడ్పీటీసీ గోళి ప్రణీతాపింగళ్ రెడ్డి ప్రారంభించారు. అదే విధంగా బీబీనగర్‌లో ఏర్పాటు చేసిన ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను సర్పంచ్ భాగ్యలక్ష్మీశ్రీనివాస్ ప్రారంభించారు. రహీమ్‌ఖాన్‌గూడెం గ్రామంలో నిర్మించిన క్రీడా ప్రాంగణాన్ని సర్పంచ్ రవికుమార్, వార్డు సభ్యులు ప్రారంభించారు.

భారత్ గ్యాస్ సిలిండర్ల కొరతను నివారించాలి

మోత్కూరు : మోత్కూరులో భారత్ గ్యాస్ సిలిండర్ల కొరత నివారించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ రాంప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు మాట్లాడుతూ సిలిండర్ల కొరతకు బాధ్యులైన అధికారులపై సమగ్ర విచారణ జరిపి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గ్యాస్ సిలిండర్ల కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి కూరపాటి రాములు, దడిపల్లి ప్రభాకర్, కొంపెల్లి ముత్తమ్మ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

భువనగిరిటౌన్ : అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సంఘం ఏఐఎస్ఎఫ్ అని, రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్‌లు, డైట్ చార్జీలు విడుదల చేయాలన్నారు. జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాల భర్తీ జరపాలని డిమాండ్ చేశారు. గత పాలకులతో విసుగుచెందిన యువత కాంగ్రెస్ ప్రభుత్వం లోనైన విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు సూరారం జానీ, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఎం. జానీ, సాయి చరణ్, సునీల్, శివ సాయి పాల్గొన్నారు.

గాంధీపార్క్ స్థలాన్ని కాపాడాలి



మున్సిపల్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

చౌటుప్పల్ : చౌటుప్పల్ నడిబొడ్డున ఉన్న గాంధీ పార్క్ స్థలంలో నూతనంగా నిర్మిస్తున్న మురుగు కాలువ పనులు నిలిపివేసి ఆ స్థలాన్ని కాపాడాలని కోరుతూ బీజేపీ మున్సిపల్ కమిటీ, శివాజీ యూత్ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీపార్క్‌ను అన్ని హంగులతో సుందరీకరిస్తామన్నారు. గతంలో ఉన్న మురుగు కాల్వ ప్రకారమే నూతన మురుగు కాల్వను నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఊడుగు వెంకటేశం, శివాజీ యూత్ అధ్యక్షుడు గుజ్జుల సురేందర్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, ఆయా సంఘాల నాయకులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, అన్నెమోని గోవిందరాజు,కాసుల వెంకటేశం, బడుగు కృష్ణ, ఎల్లంకి పాండు, ఊడుగు శ్రీశైలం, రాజపేట అశోక్, కొందూరు దుర్గయ్య, ఓరగంటి రాజేందర్, మహేందర్, పల్లం శ్రీను, తొర్పునూరి రవి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.